మొక్కలకు నీరందించేవి.. యాంత్రిక ఆధారాన్నిచ్చేవి

శాఖీయ భాగాలు

1. వేరు వ్యవస్థ

- మొక్కల్లో శాఖీయ భాగాలు, పుష్ప భాగాలు, వివిధ జీవక్రియలు అనే అంశాలు ఉన్నాయి. వేరు, కాండం, పత్రాలనే శాఖీయ భాగాలు అంటారు.
- వీటి ద్వారా కొత్త మొక్కలు ఏర్పడటాన్ని 'శాఖీయ ప్రత్యుత్పత్తి' అంటారు.
  ఉదా: వేప, కరివేప (వేరు), గులాబీ, చెరకు, అరటి (కాండం), రణపాల (పత్రం).
- భూమి లోపల పాతుకుపోయి మొక్కలకు నీటిని, ఖనిజ లవణాలను అందిస్తూ యాంత్రిక ఆధారాన్ని ఇచ్చే వ్యవస్థను 'వేరు వ్యవస్థ' అంటారు.
- వేరు గోధుమ రంగులో ఉంటుంది.
- దీనిపై కణుపులు, కణుపు మధ్యమాలు ఉండవు.
- వేర్లు లేని మొక్కలు నీటిలో పెరిగే ఉల్భియా, యుట్రిక్యులేరియా. వేరు వ్యవస్థ రెండు రకాలు.

ఎ. తల్లి వేరు వ్యవస్థ

- మధ్యలో తల్లి వేరు చుట్టూ చిన్న చిన్న పార్శ్వ వేళ్లు ఏర్పడతాయి. వీటిపై మూలకేశాలు ఉండి నీటిని లవణాలను పీల్చుతాయి.
- ఇవి ద్విదళ బీజ మొక్కల్లో కనబడుతాయి.
  ఉదా: చిక్కుడు, బఠాణి.

బి. పీచు వేరు వ్యవస్థ

- కాండం కింది భాగం నుంచి గుబురుగా, సమానంగా ఏర్పడే వేర్లు.
- ఇవి ఏకదళ బీజ మొక్కల్లో కనబడతాయి.
  ఉదా: వరి, గోధుమ.

వేరు రూపాంతరాలు

- కొన్ని ప్రత్యేక విధులను నిర్వర్తించడానికి వేర్లలో కలిగే మార్పులను రూపాంతరాలు అంటారు.

దుంప వేర్లు

- వేర్లు ఆహార పదార్థాలను నిల్వ చేసి దుంపలా మారుస్తాయి.
- ఇవి రెండు సంవత్సరాలు జీవిస్తాయి. కాబట్టి ద్వివార్షికాలు అంటారు. ఉదా: క్యారెట్, బీట్ రూట్, ముల్లంగి, చిలగడదుంప. వీటినే వేరు పంటలు అంటారు.
- ఇవి మొదటి సంవత్సరంలో ఆహారాన్ని నిల్వ చేసి రెండో సంవత్సరంలో ఉపయోగించుకొంటాయి.

ఊడ వేర్లు

- కొమ్మల బరువు మోయడానికి పై నుంచి కొన్ని శాఖలు భూమిలోకి వెళ్లి వేర్లుగా మార్పు చెందుతాయి. **ఉదా:** మర్రి (ఫైకస్)
- ప్రపంచంలోనే భారత్‌లోని ఏపీలో అతిపెద్ద మర్రి తిమ్మమ్మ మర్రిమాను అనంతపూర్‌లో ఉంది.
- తెలంగాణలో అతి పెద్ద పిల్లలమర్రి మహబూబ్‌నగర్‌లో ఉంది.

ఊత వేర్లు

- గాలి తాకిడిని తట్టుకోవడానికి కాండం నుంచి కొన్ని వేర్లు ఏర్పడతాయి.
  ఉదా: చెరకు, వెదురు, మొగలి.

వెలామిన్ వేర్లు

- ఇవి ఎత్తయిన మొక్కలపై పెరిగి ఆధారాన్ని పొందడం వల్ల తగిన సూర్యరశ్మి లభిస్తుంది.
  ఉదా: వాండా, వానిల్లా.
- వానిల్లా మొక్క బీజ దళాల నుంచి వెనిల్లిన్ లభిస్తుంది. దీన్ని ఐస్‌క్రీమ్ తయారీలో ఫ్లేవర్‌గా ఉపయోగిస్తారు.

శ్వాసించే వేర్లు

- నదులు సముద్రాల్లో కలిసే ప్రదేశంలో ఉండే ఉప్పునీటిలో పెరిగే మొక్కలను మాంగ్రూవ్ (మడ) అడవులు అంటారు.

- వీటినే హాలోఫైట్స్ అంటారు.
- వీటి కలపను పశ్చిమబెంగాల్‌లో పడవల తయారీలో ఉపయోగిస్తారు.
- వీటి వేర్లకు ఆక్సిజన్ అందకపోవడం వల్ల అవి భూమిపైకి వచ్చి శ్వాస రంధ్రాలను కలిగి ఆక్సిజన్‌ను గ్రహిస్తాయి.
- సుందర్‌బన్ డెల్టా (పశ్చిమబెంగాల్)లో ఎక్కువగా పెరుగుతాయి.
- ఇది ప్రపంచంలో అతిపెద్ద డెల్టా. ఈ పేరు రావడానికి కారణం సుందరీ మొక్క.
  ఉదా: రైజోఫొరా, అవిసీనియా, బ్రుగైరా

బుడిపెలు గల వేర్లు

- ఈ బుడిపెలు Fabaceae/ Leguminaceae కుటుంబానికి చెందిన మొక్కల వేర్లపై ఏర్పడుతాయి. (పప్పులు)
- దీనిలో రైజోబియం అనే బ్యాక్టీరియా ఉండి వాతావరణంలోని అణు నత్రజనిని, నైట్రేట్‌లుగా మార్చి మొక్కకు అందిస్తాయి. దీన్నే నత్రజని స్థాపన అంటారు. దీనివల్ల మొక్కల్లో ప్రొటీన్స్ ఉత్పత్తి అవుతాయి.
- రైజోబియంకు ఆవాసం, ఆహారం లభిస్తుంది.
- ఈ జీవనంలో రెండు జీవులు లబ్ధి పొందుతాయి. అందువల్ల దీన్ని సహజీవనం అంటారు.
- ఈ కుటుంబపు మొక్కలను పంట మార్పిడి విధానంలో ఉపయోగిస్తారు. కారణం నత్రజని నేలకు అందడంతో సారవంతం పెరుగుతుంది. ఉదా: కంది, పెసర, బఠాణి, చిక్కుడు.
- రైజోబియంను జీవ ఎరువుగా వాడతారు.
- జీవ ఎరువుల సాయంతో నేల కాలుష్యం కాకుండా చేసే వ్యవసాయాన్ని సేంద్రీయ వ్యవసాయం అంటారు.
- ఇది ఎక్కువగా ఈశాన్య రాష్ట్రాల్లో (అసోం, మేఘాలయ) అమల్లో ఉంది.
- దీని కోసం భారత ప్రభుత్వం 2004లో ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో నేషనల్ సెంటర్ ఆఫ్ ఆర్గానిక్ ఫామింగ్‌ను స్థాపించింది.

పరాన్నజీవ వేర్లు

- ఇవి ఇతర మొక్కలపై పెరిగి ఆహారాన్ని కానీ, నీటిని కానీ సేకరిస్తాయి. **ఉదా:** కస్కుటా (సీతమ్మసారం), ఒరబాంకీ (పొగాకు మల్లె), రఫ్లీషియా, సాంటాలం (గంధం).

2. కాండం

- వాయుగతంగా పెరిగే అక్షాన్ని 'కాండం' అంటారు.
- దీనిపై పత్రాలు ఏర్పడే ప్రాంతం కణుపు
- రెండు కణుపుల మధ్య ప్రాంతం కణుపు మధ్యమం
- కాండంలో జరిగే మార్పులను 'కాండ రూపాంతరాలు' అంటారు.

కాండ రూపాంతరాలు

ఎ. భూగర్భ కాండ రూపాంతరాలు

- ఇవి నాలుగు రకాలు. ఈ నాలుగు కాండ రూపాంతరాలు శాఖీయ ప్రత్యుత్పత్తిలో పాల్గొంటాయి.

కొమ్ము

- ఇది భూమికి సమాంతరంగా పెరుగుతుంది.
- దీనిపై కణుపులు, కణుపు మధ్యమాలు ఉంటాయి.
- పొలుసాకులు కప్పబడి ఉంటాయి.
- కింది భాగం నుంచి అబ్బురపు వేర్లు ఉద్భవిస్తాయి. **ఉదా:** అల్లం, పసుపు, శొంఠి

కందం

- ఇది భూమికి నిలువుగా పెరుగుతుంది.
- దీనిపై కణుపులు, కణుపు మధ్యమాలు ఉంటాయి.
- పొలుసాకులు కప్పబడి ఉంటాయి.
- కింది భాగం నుంచి అబ్బురపు వేర్లు ఉద్భవిస్తాయి.
  ఉదా: కొలకేసియా (చేమ), కంద.

దుంప కాండం

- ఇది దుంపవలె ఉండి స్టార్చ్‌ను నిల్వ చేస్తుంది.
- దీనిపై కన్నుల వంటి నిర్మాణాలు ఉంటాయి.
- ఇవి శాఖీయ ప్రత్యుత్పత్తిలో తోడ్పడుతాయి.
  ఉదా: బంగాళదుంప

లశునం

- ఈ కాండం క్షీణించి ఫలకంగా మారుతుంది.
- దీనిచుట్టూ రసభరిత పొలుసాకులు ఉంటాయి. వీటినే ఆహారంగా ఉపయోగిస్తారు.
  ఉదా: ఉల్లి, వెల్లుల్లి.
- ఉల్లిలో సల్ఫర్ పదార్థమైన 'అల్లైల్ సల్ఫైడ్' ఉండటంతో కోసినప్పుడు కళ్ల నుంచి నీరు కారుతుంది.

3. పత్రం

- కాండం, శాఖలపై ఏర్పడే పార్శ్వ ఉపాంగాన్ని పత్రం అంటారు.
- పొడవైన పత్రం గల మొక్క– రాఫియా వినిఫెరా (10–15 మీ)
- వెడల్పయిన పత్రం– విక్టోరియా అమెజోనికా (15–18 మీ)

విక్టోరియా

- రెండు పత్రాలే గల మొక్క– వెల్‌విట్చియో (వివృతబీజం)
- ఒకే పత్రం గల మొక్క– మోనోఫిల్లియా

పోటీ పరీక్షల ప్రత్యేకం
బయాలజీ

- అతిచిన్న ఆవృతబీజం– ఉల్ఫియా (0.1 మి.మీ)
- అతిపెద్ద/పొడవైన ఆవృత బీజం– యూకలిప్టస్ రెగ్నెన్స్ (114 మీ)

పత్రం విధులు

- కిరణజన్య సంయోగక్రియ జరపడం.
- పత్ర రంధ్రాల ద్వారా వాయువుల మార్పిడి.
- పత్ర రంధ్రాల ద్వారా బాష్పోత్సేకాన్ని జరపడం (నీరు ఆవిరి రూపంలో కోల్పోవడం)

ఈనెల వ్యాపనం

- పత్రంలో ఉండే గీతల వంటి నిర్మాణాలను 'ఈనెలు' అంటారు. వీటి నుంచి పార్శ్వ ఈనెలు, పిల్ల ఈనెలు ఏర్పడుతాయి.
- పత్రంలో ఈనెల అమరికను 'ఈనెల వ్యాపనం' అంటారు. ఇది రెండు రకాలు

1. జాలాకార ఈనెల వ్యాపనం

- పత్రంలో ఒక మధ్య ఈనె, దాని నుంచి పార్శ్వ ఈనెలు ఏర్పడి వలవలె అమర్చుకుంటాయి.
- ద్విదళ బీజాల్లో ఉంటాయి.
  ఉదా: వేరుశనగ, చిక్కుడు.

2. సమాంతర ఈనెల వ్యాపనం

- పత్రంలో ఒక మధ్య ఈనె దాని నుంచి సమాంతరంగా పార్శ్వ ఈనెలు ఏర్పడుతాయి.
- ఇది ఏకదళ బీజాల్లో ఉంటుంది.
  ఉదా: వరి, గోధుమ, అరటి.

పత్ర రూపాంతరాలు

- పత్రంలో కలిగే మార్పు– పత్ర రూపాంతరం.

ఎ. ప్రత్యుత్పత్తి పత్రాలు

- ఇవి కొత్త మొక్కలను ఏర్పాటు చేస్తాయి.
  ఉదా: బ్రయోఫిల్లం (రణపాల).

బి. బోను/కీటకాహార/మాంసాహార పత్రాలు

- ఈ మొక్కలు కిరణజన్య సంయోగక్రియ జరుపుతాయి (స్వయం పోషకాలు). కానీ ఇవి నత్రజని లోపించిన నేలల్లో పెరగడం వల్ల ప్రొటీన్ల ఉత్పత్తి (లేదా) పెరుగుదల, అభివృద్ధి మందగిస్తుంది.
- కీటకాలను ఆహారంగా తీసుకుంటాయి.
- ఎక్కువగా అసోం అడవుల్లో పెరుగుతాయి.
  ఉదా: నెపంథిస్, డ్రాసిరా, యుట్రిక్‌లేరియా, డయోనియా.

సి. పొలుసాకులు

- ఇవి పలుచగా తెల్లగా కానీ (పసుపు, అల్లం), ఆహారాన్ని నిల్వ చేసి రసభరితంగా కానీ (ఉల్లి, వెల్లుల్లి) ఉంటాయి.

డి. నులి తీగలు

- ఇవి సన్నగా, పొడవుగా ఉండి ఎగబాకడానికి తోడ్పడుతాయి. ఉదా: బఠాణి

ప్రాక్టీస్ బిట్స్

1. వృక్ష, జంతువుల్లో గల వైవిధ్యాన్ని ఏమంటారు?
   1) ఫానా 2) ఫ్లోరా
   3) బయోటా 4) ఏదీకాదు
2. ఏ జీవుల్లో పత్రహరితం లోపించి శోషణ ద్వారా ఆహారం సేకరిస్తాయి?
   1) బ్యాక్టీరియా 2) శిలీంధ్రాలు
   3) శైవలాలు 4) ఆవృత బీజాలు
3. కింది వాటిలో ధాలోఫైటాకు చెందినవి?
   1) శైవలాలు 2) శిలీంధ్రాలు
   3) లైకెన్‌లు 4) పైవన్నీ
4. వేరు పంటలుగా పిలిచే మొక్కలు?
   1) క్యారెట్, బీట్‌రూట్
   2) బీట్‌రూట్, ముల్లంగి
   3) క్యారెట్, ముల్లంగి
   4) పైవన్నీ
5. నత్రజని లోపించిన నేలలో పెరిగే కీటకాహార మొక్క కానిది?
   1) డ్రాసిరా, యుట్రిక్‌లేరియా
   2) నెపంథిస్, డయోనియా
   3) యుట్రిక్‌లేరియా, నెపంథిస్
   4) సిల్లా, డయాంథస్
6. పత్రాల ద్వారా శాఖీయ ప్రత్యుత్పత్తి జరిపి పిల్ల మొక్కలను ఏర్పరిచే మొక్క?
   1) నెపంథిస్ 2) చెరకు
   3) మందార 4) బ్రయోఫిల్లం
7. అతిపెద్ద, చిన్న పత్రం గల మొక్కలు వరుసగా?
   1) లెమ్నా, ఉల్ఫియా
   2) ఉల్ఫియా, రఫ్లీషియా
   3) విక్టోరియా అమెజోనికా, ఉల్ఫియా
   4) విక్టోరియా అమెజోనికా, లెమ్నా
8. బంగాళదుంప (సొలానం ట్యూబరోసమ్) ఒక?
   1) వేరు 2) కణుపు
   3) కాండం 4) పత్రమార్పు

సమాధానాలు

1. 3	2. 2	3. 4	4. 4
5. 4	6. 4	7. 4	8. 3

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..

శాఖీయ ప్రత్యుత్పత్తి నిర్మాణం	ఉదాహరణ
శరీరం ముక్కలవడం	స్పైరోగైరా, నాస్టాక్, అనబీనా
పిలకమొక్కలు	అరటి, చేమంతి
పత్రాలు	బ్రయోఫిల్లం (రణపాల)
వేరు	కరివేప, వేప
కాండం	గులాబీ, చెరకు, మందార
కొమ్ము	అల్లం, పసుపు
కన్నులు	బంగాళదుంప
రన్నర్స్	గడ్డిజాతి మొక్కలు
ఆఫ్‌సెట్స్	పిస్టియా (అంతర తామర), ఐకార్నియా (గుర్రపు డెక్క)

విద్య, ఉద్యోగ సమాచారం

గెయిల్‌లో...

గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (గెయిల్)లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 261
- **పోస్టులు:** సీనియర్ మేనేజర్, సీనియర్ ఆఫీసర్, ఆఫీసర్
- **విభాగాలు:** మెకానికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, సివిల్, మార్కెటింగ్, లా, హెచ్‌ఆర్, ల్యాబొరేటరీ, సెక్యూరిటీ, అఫీషియల్ లాంగ్వేజ్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 11
- **వెబ్‌సైట్:** https://gailonline.com

టీవీవీపీలో...

హైదరాబాద్ జిల్లాలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) హాస్పటల్స్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 64
- **పోస్టులు:** సివిల్ అసిస్టెంట్ సర్జన్
- **విభాగాలు:** ఓబీ/జీవై, అనెస్థీషియా, పీడియాట్రిక్స్, రేడియాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, జనరల్ సర్జరీ
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 26
- **వెబ్‌సైట్:** https://hyderabad.telangana.gov.in

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో...

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో కింది ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 42
- **పోస్టులు:** ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- **విభాగాలు:** సైన్స్, ఎకనామిక్స్, ఆర్ట్స్, మేనేజ్‌మెంట్ స్టడీస్, హ్యూమానిటీస్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 16
- **వెబ్‌సైట్:** https://uohyd.ac.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- **గ్రూప్స్ : ఉద్యమ చరిత్ర, చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.**

'తెలంగాణ యక్షగాన పితామహుడు' అని ఎవరిని అంటారు?

పోటీ పరీక్షల ప్రత్యేకం
చరిత్ర బిట్స్

తెలంగాణ ఉద్యమ చరిత్ర

1. బొడ్డెమ్మ అంటే?
1) కన్నె పిల్లలు
2) వివాహితులు
3) వృద్ధులు
4) శిశువులు

2. కింది వాటిలో ఆలయాలు వాటి ప్రాంతాన్ని గుర్తించండి.
ఎ. వేంకటేశ్వర ఆలయం 1. రాయకల్
బి. భూలక్ష్మి చెన్న కేశవ ఆలయం 2. జమలాపురం
సి. కేశవనాథ ఆలయం 3. ధర్మపురి
డి. లక్ష్మీనరసింహ స్వామి ఆలయం 4. గద్వాల కోట
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-4, సి-1, డి-3
3) ఎ-3, బి-2, సి-4, డి-1
4) ఎ-4, బి-3, సి-2, డి-1

3. కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.
ఎ. గోల్కొండ కోటలో 87 బురుజులు ఉన్నాయి
బి. గోల్కొండ కోటలో 8 ప్రవేశ ద్వారాలు ఉన్నాయి
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

4. కింది వాటిలో సరైన జతను గుర్తించండి.
1) అటుకుల బతుకమ్మ – మూడో రోజు
2) ముద్దపప్పు బతుకమ్మ – నాలుగో రోజు
3) అలిగిన బతుకమ్మ – ఆరో రోజు
4) సద్దుల బతుకమ్మ – మొదటి రోజు

5. కింది వాటిలో సరైనది గుర్తించండి.
ఎ. గోవిందరావుపేట గ్రామంలో కళ్యాణి చాళుక్యుల కాలం నాటి శిల్పం లభ్యమైంది
బి. ఆవంచలో కళ్యాణి చాళుక్యుల కాలం నాటి ఏకశిల వినాయకుడి విగ్రహం లభ్యమైంది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

6. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ. నిర్మల్ జిల్లాలో 'సాఫ్ట్ ఉడ్'తో ఇంటి సామగ్రిని తయారు చేస్తారు
బి. ఇక్కడ లక్కతో గీసే చిత్రాలను దక్కన్ మినియేచర్ ప్రింటింగ్ అంటారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

7. తెలంగాణలోని జాతరలు వాటిని నిర్వహించే వారికి సంబంధించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ. సమ్మక్క సారలమ్మ జాతర 1. లంబాడీలు
బి. నాగోబా జాతర 2. యాదవులు
సి. గొల్లగట్టు జాతర 3. కోయలు
డి. తుల్జా భవాని జాతర 4. గోండులు
1) ఎ-3, బి-4, సి-2, డి-1
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-2, బి-3, సి-4, డి-1
4) ఎ-4, బి-3, సి-2, డి-1

8. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ. నాగోబా జాతర తెలంగాణలోని రెండో అతిపెద్ద గిరిజన జాతర
బి. గొల్లగుట్ట జాతర తెలంగాణలో నిర్వహించే రెండో అతిపెద్ద జాతర
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

9. కింది వాటిలో ప్రాంతం, ప్రధాన తయారీ వస్తువులను జతపరచండి.
ఎ. హైదరాబాద్ 1. చేనేత చీరలు
బి. పెంబర్తి 2. గాజులు
సి. గద్వాల 3. భూదీ వస్త్రాలు
డి. మెట్‌పల్లి 4. ఇత్తడి సామాను
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-2, సి-4, డి-1
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-2, బి-4, సి-1, డి-3

10. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.
1) మన్నెంకొండ జాతర – మహబూబ్‌నగర్
2) పెద్దగొల్లగట్టు – జాతర ఆదిలాబాద్
3) కొమరవెల్లి జాతర – వరంగల్
4) బెజ్జంకి జాతర – కరీంనగర్

11. కింది వాటిలో సరైనది గుర్తించండి.
ఎ. నాగోబా 1. రంగులు అద్దె ఒక సాంకేతిక పరిజ్ఞానం
బి. ఇక్కత్ 2. ఒక నృత్య రీతి
సి. పేరిణి 3. గిరిజన తెగ పండుగ
డి. పాయ 4. హైదరాబాద్ ప్రత్యేక వంటకమైన కాళ్ల గిట్టల చారు
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-1, సి-2, డి-4
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-2, బి-3, సి-4, డి-1

12. కింది వాక్యాల్లో సరైన జవాబును గుర్తించండి.
ఎ. పెంబర్తి పందాపై చేసే అనేక కళాకృతులకు పేరు
బి. నిర్మల్ సుసంపన్నమైన హస్తకళలకు పేరు
సి. చేర్యాల అత్యుత్తమమైన నకాషికి పేరు
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) పైవన్నీ సరైనవే

13. కింది చేనేత నమూనాలు, వాటి తయారీ స్థలాలను జతపరచండి.
ఎ. కుట్టంచు 1. పోచంపల్లి
బి. ఇక్కత్ 2. గద్వాల
సి. తివాచీలు 3. సిద్దిపేట
డి. గొల్లభామ 4. వరంగల్
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-2, సి-1, డి-4
3) ఎ-2, బి-1, సి-4, డి-3
4) ఎ-4, బి-3, సి-2, డి-1

14. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.
ఎ. చెర్విరాల భాగయ్యను తెలంగాణ యక్షగాన పితామహుడు అంటారు
బి. ఆదిభట్ల నారాయణదాసును హరికథ పితామహుడు అని అంటారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

15. కింది వాటిని జతపరచండి.
ఎ. ఒగ్గు కథ పితామహుడు 1. నేరెళ్ల వేణుమాధవ్
బి. బుర్రకథ పితామహుడు 2. చుక్కా సత్తయ్య
సి. చిత్రలేఖనం 3. షేక్ నాజర్
డి. మిమిక్రి 4. కొండపల్లి శేషగిరిరావు
1) ఎ-2, బి-3, సి-4, డి-1
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-3, బి-2, సి-1, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

16. సురవరం ప్రతాపరెడ్డి రాసిన గోలకొండ కవుల సంచికకు సంబంధించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ. గోలకొండ కవుల సంచిక 1934లో వెలువడింది
బి. ఇందులో తెలంగాణకు చెందిన 354 కవుల వివరాలు ఉన్నాయి
సి. ఇది ఆత్మకూరు సంస్థానాది పతురాలు రాణి భాగ్యలక్ష్మమ్మకు అంకితం ఇచ్చారు
డి. ఇది ఆంధ్ర కవి ముడుంబై వెంకట రాఘవాచార్యులు చేసిన 'నిజాం రాష్ట్రంలో ఆంధ్ర కవులు పూజ్యం' అని వ్యాఖ్యకు స్పందన
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, డి 4) పైవన్నీ సరైనవే

17. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.
ఎ. తెలంగాణలో శేద్య చంద్రిక తొలివెలుగు పత్రికగా గుర్తించారు
బి. ఇది ఉర్దూ పత్రిక అనువాద పత్రిక
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పై రెండూ కావు

18. సాహిత్య రంగంలో తెలంగాణ రాష్ట్ర అవార్డులు పొందిన తొలి కవులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
ఎ. దాశరథి రంగాచార్య పురస్కారం 1. తిరుమల శ్రీనివాసాచార్యులు
బి. దాశరథి కృష్ణమాచార్య పురస్కారం 2. గోరటి వెంకన్న
సి. అరుణ్ సాగర్ సాహితి పురస్కారం 3. అమ్మంగి వేణుగోపాల్
డి. కాళోజి పురస్కారం 4. అంపశయ్య నవీన్
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-4, సి-1, డి-2
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-4, బి-1, సి-2, డి-3

19. కింది ఉన్న సంస్థలు వాటి ప్రాంతాలను జతపరచండి.
ఎ. వనపర్తి సంస్థానం 1. నూగూర్
బి. పాల్వంచ సంస్థానం 2. అశ్వారావు పేట
సి. పాపన్నపేట సంస్థానం 3. ఆందోల్
డి. దోమకొండ సంస్థానం 4. బిక్కవోలు
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-3, సి-4, డి-1
4) ఎ-2, బి-1, సి-4, డి-3

20. కింది వాటిలో ఆరు సంవత్సరాల పథకాల్లో లేనిది?
1) ఒక ప్రత్యేక రాష్ట్ర ప్రణాళిక సంఘాన్ని ఏర్పాటు చేయడం
2) ఉద్యోగ నియామకాలకు ప్రమోషన్లకు స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వడం
3) ఒక కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని హైదరాబాద్‌లో స్థాపించడం
4) రెండు హైకోర్టులు ఒకటి ఆంధ్రకు, మరోటి తెలంగాణకు ఏర్పాటు చేయడం

21. కింది వారిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సంబంధం లేని వారు?
1) దేవులపల్లి వేంకటేశ్వరరావు
2) చంద్ర రాజేశ్వరరావు
3) కొండా వెంకట రంగారెడ్డి
4) ఆరుట్ల రామచంద్రారెడ్డి

22. కింది వాక్యాల్లో సరికాని దాన్ని గుర్తించండి.
1) తెలంగాణ పోరాట దినోత్సవం – 1969, మార్చి 7
2) తెలంగాణ వంచన రోజు – 1969, ఏప్రిల్ 22
3) తెలంగాణ కోరికల రోజు – 1969, మే 1
4) తెలంగాణ పతాక దినం – 1969, జూలై 12

23. కింది రచయితలు వారి రచనలతో జతపరచండి.
ఎ. పీ లోకేశ్వర్ 1. సలాం హైదరాబాద్
బి. అల్లం నారాయణ 2. తంగేటి పూలు
సి. ఎన్ గోపి 3. తెలంగాణ జైత్రయాత్ర
డి. గంటా చక్రపాణి 4. ప్రాణహిత
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-4, సి-2, డి-3
3) ఎ-3, బి-1, సి-4, డి-2
4) ఎ-4, బి-3, సి-2, డి-1

24. 1952 ముల్కీ ఉద్యమ సమయంలో కీలకంగా ఉన్న వ్యక్తులు, వారి హోదాలను గుర్తించండి.
ఎ. బూర్గుల రామకృష్ణా రావు 1. కాంగ్రెస్ అధ్యక్షుడు
బి. రామానంద తీర్థ 2. సికింద్రాబాద్ మేయర్
సి. డాక్టర్ తిమ్మరాజు 3. ముఖ్యమంత్రి
డి. శివకుమార్ లాల్ 4. హైదరాబాద్ పోలీస్ కమిషనర్
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-3, సి-4, డి-1
3) ఎ-4, బి-2, సి-2, డి-1
4) ఎ-3, బి-2, సి-2, డి-4

25. ముల్కీ సమస్యను అధ్యయనం చేయడానికి 1952లో ఏర్పడిన క్యాబినెట్ కమిటీలో సభ్యులను గుర్తించండి.
ఎ. కేవీ రంగారెడ్డి
బి. జీ ఎస్ మేల్కోటే
సి. మొహెదీ నవాజ్ జంగ్
డి. పూల్‌చంద్ గాంధీ
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) పైవారందరూ

26. అన్నా బత్తుల రవీంద్రనాథ్ చేస్తున్న అమరణనిరాహార దీక్షకు మద్దతుగా ఏ ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు నిరాహార దీక్ష చేపట్టారో సరైన జతను గుర్తించండి.
ఎ. మధిర – వీరాంజనేయ శాస్త్రి
బి. మహబూబాబాద్ – సత్యనారాయణ
సి. వర్ధన్నపేట – టీ. పురుషోత్తమరావు
డి. ఖమ్మం – రజబ్ అలీ
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) పైవారందరూ

జవాబులు

1.1	2.2	3.3	4.3
5.3	6.3	7.1	8.3
9.4	10.2	11.2	12.4
13.3	14.3	15.1	16.4
17.3	18.4	19.1	20.4
21.3	22.1	23.2	24.4
25.4	26.1		

డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్